
# నా మాట వినండ్రా

అవధానుల సుధాకరరావు




దూరపు కొండలు నునుపు అన్న సామెత లోని నిజం నన్నందరూ 'అదృష్టవంతుడు' అనడంలో కనిపిస్తుంద నాకు. ఏ లోటూ లేని సంపూర్ణమైన జీవితం గడుపుతున్నా న్నేను... అని అభిప్రాయపడే వాళ్ళ అమాయకత్వానికి నవ్వుకోకుండా ఉండలేను. పాపం, ఇందులో వాళ్ళ పొరపాటేం లేదసలు. సమాజంలో నాకున్న స్థానం అలాంటిది.

ఇంట్లోంచి కాలు బయటకు పెడితే చాలు —స్నేహాభిమానాలతో పలకరించే వాళ్ళు, కుశలమడిగేవారు, సగౌరవంగా నమస్కారం పెట్టేవాళ్ళు, సలహాలు కోరేవారు... ఓహ్... ఎంతమందని అందరికీ నేను కావలసినవాణ్ణే. వయోభేదం లేకుండా ఆత్మీయతా భావంతో ఎవరికి వాళ్ళే నన్ను తమ సొంత మనిషిలాగా భావించి, అరమరికల్లేకుండా తమ తమ కష్ట సుఖాల గురించి నాతో చెప్పుకోవడం మామూలు విషయమేమీ కాదు.

అయితే ఆ భాగ్యానికి సంతోషించాలా, లేక నా సొంత ఇంట్లో ఎదుర్కొంటున్న దౌర్భాగ్యపు పరిస్థితికి విచారించాలో అర్థం కాని దురవస్థలో ఉన్నాను ప్రస్తుతం.

షష్టిపూర్తి వయసుని రెండేళ్ళ క్రితమే దాటేసిన నాకు అనారోగ్యమంటే తెలియదు. ఆర్థిక ఇబ్బందుల దురదృష్టం అసలే లేదు. అయితే, అవే మేలేమో అనిపిస్తుంది. నన్ను బాధిస్తున్న సమస్యతో పోల్చుకుంటే ఏదోలా కష్టపడి ఓపిక పడితే వాటిని అధిగమించి విముక్తి పొందవచ్చు. కాని నా సమస్య కి పరిష్కారం కడదాకా ఉండదనిపిస్తోంది. చచ్చేంతవరకు నన్నేడిపిస్తూ, వేధిస్తూ, పీడిస్తూనే ఉంటుంది కాబోలు. ఆ దిగులుతోనే ప్రాణం

విసిగిపోయి సన్యాసమా? లేక మరణమా ? అన్న మీమాంస కలుగుతుంటుందొక్కొక్కసారి. అయితే నేనింత బలహీనుణ్ణి కానను కోండి. చిన్నతనం నుంచి నాకు ఓపికెక్కువ. మంచికోసం వేచి చూడటం బాగా అలవాటయిపోయింది. అలాగే నా భార్య, పిల్లల విషయంలోనూ మార్పు నాశిస్తూ దేవుణ్ణిప్రార్థిస్తూంటాను. 'వాళ్ళకి వేపగింజంతయినా వివేకాన్ని' ప్రసాదించమని.

కనీసం ఓ పది పైసల వంతయినా పరిస్థితుల నర్థం చేసుకోగల శక్తి, బాధ్యతని గుర్తించగల విజ్ఞత వారికి ఉన్నట్లయితే నాకీ బాధ ఉండకపోవును.

ఇందుకు పూర్తిగా జవాబుదారి నాదే. ఒకరిని నిందించడానికి ఎంతమాత్రమూ అవకాశం లేదు.

ఉద్యోగరీత్యా క్షణం తీరికుండేది కాదు నాకు. ఆఫీసర్లతో కలసి నెలలో ఇరవై రోజులు టూర్లు తిరగడంతోనే సరిపోయేది. ఊళ్ళో ఉన్న రోజు కూడా ఇల్లు చేరేసరికి ఏ అర్థరాత్రో అయ్యేది. అందుకే కుటుంబ బాధ్యత మొత్తం మా ఆవిడకే అప్పగించాను. నేను పేరుకే యజమానిని కాని, అన్ని వ్యవహారాల్లోనూ ఆవిడదే అజమాయిషీగా నడుస్తూ వచ్చిందింతకాలం. నేను ప్రమోషన్ల మీద ప్రమోషన్లు లభిస్తున్నాయని ఆనందపడ్డానే కాని, మా సంసారంలోని అపసవ్యపు పోకడల్ని సకాలంలో గుర్తెరిగి ఉంటే, ఇప్పుడిల్లా చింతించాల్సిన అవసరముండేదా? ఏం చేస్తాం? ఖర్మ చిన్న చిన్న తప్పులకు పెద్ద మూల్యమే చెల్లించాల్సి వస్తుందొక్కొక్కసారి... అని ఇప్పుడర్థమవుతూంది. 'సోఫా'లో కూర్చుని పేపరు చదువుతున్నాననన్నమాటేగాని ధ్యాస లేదు దాని మీద. అంతలో నే నా పెద్ద కూతురు మాధురి టక టక హైహీల్స్ శబ్దం చేసుకుంటూ మేడ మెట్లు దిగి వస్తూ కనిపించింది. ఎక్కడికి వెళ్తుందో కాని, చాలా అందంగా ముస్తాబు చేసుకుంది.

"ఏమ్మా ! ఎటు బయల్దేరావు?" అని నేను ఆప్యాయంగా నే అడిగాను.

"ఏం ? నీకు చెప్పాలా? నీ 'పర్మిషన్' తీసుకోవాలా? " అని కోపంగా కస్సుబుస్సు మంది.

"అది కాదమ్మా! వర్షమొచ్చేట్లుంది కదాని..."

"వస్తే రానీవయ్యా నేనేమన్నా చిన్నపిల్లనా? నీ చాదస్తంతో మమ్మల్ని చంపుతున్నావు. మా ప్రాణానికి అసలు నువ్వెక్కడ దొరికావయ్యా...? " అని విసుక్కుంది.

"అమ్మా మధూ ! నువ్వేమన్నా అనుకోగాని, నీతో ఒక విషయం మాట్లాడాలి జస్ట్ టూ మినిట్స్ స్పేర్ చేస్తావా? బ్రతిమాలేను. ఏమనుకుందో ఏమో "సరే త్వరగా



మాస్టారు : ఏరా శ్రీనూ ! మళ్ళీ మొద్దులాగా తయారయ్యావ్. నేను నేర్పిన అక్షరాలన్నీ ఏమైనాయిరా?

శ్రీను : అక్షర జ్యోతికి అంకితం చేశానుసార్.

జె. జె. సి. పి. బాబూరావు
పెద్దకొత్తపల్లి

చెప్పు..." అంటూ వచ్చి సోఫాలో నా కెదురుగా కూర్చుంది.

"ఆ వరంగల్ సంబంధం నీకు నచ్చిందామ్మా...? "ఎంతో ఆశగా అడిగేను. అమె అవునంటే ఎంత బావుణ్ణు !

"అబ్బాయి బాగానే ఉన్నాడు కాని అంత పాత కాలపు వాణ్ణి భరించడం కష్టం నాన్నా ! ఎంత ఆస్తి, ఉద్యోగం బాగుంటే మటుకు పప్పుసుద్ద, చలిమిడి ముద్ద లాంటి బుద్ధావతారాన్ని నా బోటి 'డాషింగ్ గాళ్' మొగుడిగా ఎలా అంగీకరిస్తుంది? నో రిజెక్టెడ్. నా మెళ్ళో తాళికట్టే అదృష్టం కోసం ఎవడో, ఎక్కడో తపస్సు చేస్తూ ఉంటాడు. గాలించండి డాడీ..."

"అమ్మా ! మనలో ప్లస్ పాయింట్లే కాదు. మైనస్ పాయింట్లూ ఉన్నాయమ్మా ! మనల్ని మనం అతిగా అంచనా వేసుకుని అధికంగా ఊహించుకుని అందల మెక్కించుకుంటే ఎలా తల్లీ...? " వాస్తవం వివరించి చెప్పబోతే కోపంతో తోక తొక్కిన త్రాచే అయింది నా కూతురు. విసురుగా లేచి నిలబడింది.

"ఈ సంబంధం నేను చేసుకోను. మీరు 'రికమండ్' చేస్తున్నారు కాబట్టి —అసలెట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోను..." అంది మొండికేస్తూ.

"అమ్మా మధూ ! చిన్నదానివి. నా కూతురివి. అయినా నీకు చేతులెత్తి నమస్కారం చేస్తాను. దయచేసి ఈ సంబంధాని కొప్పుకో తల్లీ. నీ సుఖ సంతోషాల్ని దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాను. వైవాహిక జీవితంలో నువ్వెప్పుడు వెనుదిరిగి చూసే అవకాశం ఏర్పడదు. ఏమంటావు తల్లీ...?

"నా సమాధానం లో మార్పు లేదు. నీ మాట నేనెందుకు వినాలి? మేం అమ్మ పెంపకంలో పెరిగాం. ఆమె చెప్పినట్టు నడచుకుంటాం. అంతే నువ్వు భగవద్గీత చదువుకుంటూ కూర్చో. బై... " అంటూ 'స్టైల్'గా నడుచుకుంటూ ఆ వానలోనే బయటికెళ్ళిపోయింది. మళ్ళీ ఒంటరితనం. అలవాటే కదా వాతావరణం చలి చలిగా ఉంది. నౌకరు తెచ్చిచ్చిన వేడి వేడి 'టీ' తాగుతుంటే హాషారొచ్చింది.

అంతలో ఫోన్ మోగితే గబుక్కున అందుకుని హలో అన్నాను.

"నాన్నా నేను రవిని మాట్లాడుతున్నాను..." మా పెద్దాడి గొంతు వినిపించింది.

"ఎక్కడ నుంచి రా? రాత్రి ఇంటికి రాలేదేం...?

"అన్నీ నీకే కావాలి. అమ్మ లేదా ఇంట్లో...? నా ప్రశ్నకు కసురుకుంటూ ఎదురు ప్రశ్నించేడు. నా సుపుత్రుడు.

"లేదురా ! 'మినిష్టర్'గారితో ఏదో పనుందని పొద్దున్నే వెళ్ళింది. ఏంటి సంగతి?"

"ఇంటికి రాగానే అర్జంటుగా ఆబిడ్స్ 'పోలీస్ స్టేషన్' కి రమ్మను. రాత్రి నుంచి నన్ను 'లాకప్'లో ఉంచేరు. దోమలు కుట్టి చస్తున్నాను."

"ఏం నిర్వాకం చేశావురా, తండ్రీ ? బుద్ధిగా ఉండమని చెప్తే వింటేనా?"

"వినను. నీ మాట చచ్చినా వినను. అయినా నాకు హితబోధ చెయ్యడానికి నువ్వెవరివయ్యా ? అమ్మకు చెప్పానంటే నీ పని గోవింద. " అని ఫోన్ పెట్టేశాడు. భరంగా నిట్టూర్చేను. కాస్తన్నా ఇంగితం లేదేం వీళ్ళకి? ఎటుపోతున్నారు వీళ్ళు. ఏమైపోతూందీ సంసారం.?అంతలో నౌకరు పోస్టులో వచ్చిన ఓ కవరు పట్టుకొచ్చి నా చేతికిచ్చాడు.

'నెల్లూరు రెసిడెన్షియల్ కాలేజీలో చదువుతున్న నా చిన్న కొడుకు రమేష్ రాసిన ఉత్తరం అది. చదివేను. వాళ్ళ అమ్మకి రాసేడు. అందులో ఎక్కడా నా పేరు గాని, ప్రస్తావన గాని ఉంటే ఆశ్చర్యపోవాలిగాని, లేకపోవడం ఇవ్వాళేం కొత్తకాదుగా !

నా ఇంట్లోనే నన్ను బయటి మనిషిలా అయిన వాళ్ళకే పరాయివాడిలా బ్రతుకుతున్నాను.

అలా ఎంతసేపు కూర్చున్నానో నిర్వేదంగా "బాబుగారూ! భోజనం వడ్డించమంటారా ? వంటమనిషి పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాను.


'వడ్డించ'మని చెప్పి వాష్‌బేసిన్ దగ్గర చేతులు కడుక్కొని 'డైనింగ్‌టేబుల్' ముందు కూర్చున్నాను. బీరకాయ కూర, మామిడికాయ పప్పు, ములక్కాడల సాంబారు, పొట్లకాయ పెరుగు పచ్చడి... ఓహ్! అన్నీ నాకిష్టమైన వంటకాలే. ఏ మాటకామాటే చెప్పుకోవాలి . నేను తిండిపుష్టి గల మనిషిని. ఈ వయసులో గూడా ఏ మినహాయింపూ లేకుండా, సుష్టుగా తినడం అదృష్టంగా భావి

స్తానన్నేను.
"సాయిరాం..." అంటూ మొదటి ముద్ద నోట్లో పెట్టుకోబోతుండగా నా చిన్న కూతురు రాధ హడావుడిగా వచ్చి "నాన్నా.. ఒకసారి బయటికి రా" అంది.
"అన్నం తింటున్నా కదమ్మా..."
"తరువాత తిందువుగానిలే. రిటైరైనప్పటి నుంచీ నీ కింతకంటే వేరే పనేముంది గనుక? ముందొకసారి బయటకు రా..." అని ఆజ్ఞాపించింది. చేసేదిలేక నేను తన వెనుకే హాల్లోకి నడిచేను.
'సోఫా'లో ఓ యువకుడు ఠీవిగా కాలు మీద కాలు వేసుకుని కూర్చొని ఉన్నాడు.
"ఈయన్ని గుర్తుపట్టావా ?" మా అమ్మాయి నన్నడిగింది. పట్టకేం నిన్న మార్కెట్ దగ్గర కన్పిస్తే మందలించేను. 'పెళ్ళి కావలసిన ఆడపిల్లని వెంటేసుకుని అలా సినిమాలకి, షికార్లకీ తిరగడం శ్రేయస్కరం కాద'ని హితవు చెప్పాను.
"నా లవర్‌కి "సారీ" చెప్పునాన్నా.."
"ఐయాం సారీ బాబూ..." తల వంచుకుని చెప్పాను. ఇది ఏ తండ్రికీ ఎదురుకాని అనుభవం.
"ఓ.కే..." అన్నాడతను, విలాంగా సిగరెట్ పొగని నా మొహం మీదకు వదుల్తూ.
వాళ్ళిద్దరూ కిలకిలా నవ్వుకుంటూ చెట్టాపట్టాలేసుకుని బయటికి వెళ్ళిపోయారు.
సోఫా వెనక్కు తల వాల్చి, నిస్తేజంగా పైకి చూస్తూండిపోయాను చాలాసేపు.
"బాబూ తవరి కోసం ఎవరో వచ్చారు..."
"రమ్మను..."
రెండు క్షణాల తర్వాత "నమస్కారం సుబ్బరామయ్యగారూ" అన్న పలకరింపుకి కళ్ళు తెరిచేను.
"రండి చంద్రశేఖరరావుగారూ ! కులాసానా?" అని పలకరించేను ఆ వ్యక్తిని. అతనూ నాలాగే ఓ రిటైర్డ్ ఉద్యోగి. మా కాలనీ లోనే ఇల్లు.
కాఫీ తాగాక సంచీలోంచి ఓ శుభలేఖ తీసి నా చేతికిచ్చి చెప్పాడు. "ఈ నెల ఇరవై అయిదున మా అమ్మాయి పెళ్ళి తప్పకుండా రావాలి..."
"సంతోషం. ప్రయత్నిస్తాను..."
"అలా అంటే కాదు సార్. మీరు వీలు చేసుకుని తప్పక రావాలి. మొదటి శుభలేఖ మీకే ఇస్తున్నాను. మీలాంటి మంచి మనసు గల వాళ్ళు వధూవరుల్ని ఆశీర్వదిస్తే వాళ్ళ కాపురం నూరేళ్ళు సుఖసంతోషాలతో సాగుతుంది. దయచేసి కాదనకండి..."
ఆయన చూపిస్తున్న అభిమానం నన్ను చలింపచేసింది. తప్పక వస్తానని మాటిచ్చి పంపేను.
ఆ రోజు ఉదయం అనగా వెళ్ళిన మా



"చిన్నప్పుడు కాపీకొట్టి పరీక్ష రాసేవాడివి. ఇప్పుడేం చేస్తున్నావురా?" రాజు అడిగాడు చాలాకాలం తర్వాత కలిసిన స్నేహితుణ్ణి రాము.
డబ్బింగ్ సినిమాలు తీస్తున్నానురా అన్నాడు రాజు.
శ్రీనివాస్, కరీంనగర్

ఆవిడ తిరిగి ఇంటికి చేరుకునేసరికి అర్ధరాత్రి దాటుతోంది.
"రాజ్యం ! నీతో కాస్త మాట్లాడాలోయ్"
"అబ్బ ! ఇప్పుడా? నాకు నిద్ర వస్తోంది బాగా 'టైర'య్యాను. అయినా ఏంటి విషయం?" అంది అనాసక్తిగా.
"మన సంసారం గురించి నాకు చాలా ఆందోళనగా ఉంది. ముఖ్యంగా పిల్లలు చెడిపోతున్నారు. చేజారిపోతున్నారు..."
"అయితే ఏం చెయ్యమంటారు? ఇంతకాలం ఏమీ పట్టించుకోకుండా ఆ బాధ్యతంతా నా నెత్తిన పెట్టారు. ఇప్పుడేమో వేలెత్తి చూపుతున్నారా?
అయినా మన పిల్లలు పెద్దవాళ్ళయ్యారు. మంచి, చెడు తెలియని స్థితిలో ఉన్నారనుకోను నేను..."
"సరే. నువ్వామాట అన్నాక నేనేం చెప్తానింక? నువ్వు కూడా ఇంటిని పట్టించుకోకుండా రాత్రింబవళ్ళు ఆ తిరుగుళ్ళేమిటో నా కర్థం కావడం లేదు..."
"అర్థం కావలసిన పని లేదు. అయినా చెప్తున్నాను. ఇంకోసారి నన్ను ప్రశ్నించకుండా ఉంటారని. ఎమ్మెల్యే టిక్కట్టు కోసం 'ట్రై' చేస్తున్నాను. గెలిస్తే మంత్రి పదవి రావడం ఖాయం..." చెప్పింది గర్వంగా.
"వరం మన కెందుకోయ్ ఆ రాజకీయాలు. ముందు ఇంటిని చక్కదిద్దుకొని ఆ తర్వాత .... నన్ను పూర్తిగా చెప్పనివ్వకుండా "సర్లే మీ మాట వింటే బాగుపడ్డట్లే. చేతనైతే 'మంత్రిగారి మొగుడి'గా మీ భవిష్యత్తు గురించి కలలు కంటూ పడుకోండి..."



భార్య : ఏమండీ ! ఈ కాగితం మీద పిచ్చి గీతలు గీసింది ఎవరు?
భర్త : అవి పిచ్చి గీతలు కావే పిచ్చి మొహమా! డాక్టర్ గారు రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ కాగితం.

అని అటు తిరిగి నిద్రలోకి జారిపోయింది.

★ ★ ★

తెల్లవారింది. ఏడు దాటినా నేను నిద్ర లేవలేదు. ఎందుకో జీవితం అంటో విసుగ్గా, విరక్తిగా అనిపిస్తోంది. రోజూ ఐదుగంటలకే లేచే 'వాకింగ్'కి బయల్దేరే నేను ఆ రోజు బారెడు పొద్దెక్కినా మంచం దిగక పోవడంతో మా ఆవిడ కంగారుగా నన్ను లేపింది.
"ఏమిటో అనీజీగా ఉంది ఒళ్లో ..."చెప్పాను. అంతే ఆవిడ ఏమనుకుందో ఏమో వెంటనే ఫోన్ చేసి అంబులెన్స్ ని పిలిపించింది. నౌకర్లని, పిల్లల్ని కేకేసి నానా హడావుడి చేసింది.
"నాకే జబ్బులేదు వరం. ఇప్పుడు హాస్పిటల్లో ఎడ్మిట్ కావడమెందుకు ?" అనడిగేను అయోమయంగా.
"మీకు తెలీదు. వాళ్ళు కంప్లీట్ బాడీ చెక్ చేస్తారు. అయినా ఇంట్లో ఉండే బదులు అక్కడుంటారు నాలుగు రోజులు. నష్టమేమిటి?
"చూడు మైడియర్ స్వరాజ్యలక్ష్మీ నా ఆరోగ్యం పట్ల నీకున్న శ్రద్ధకి థాంక్స్. కాని నాకా హాస్పటల్ వాతావరణం అదీ పడదు..."
చెప్పాను జీవితంలో ఇంతవరకూ మంచాన పడి ఎరగను. మందులకు ఇంజక్షన్లకీ నా శరీరం దూరంగా ఉంటూ వచ్చిందింతకాలం.
"చిన్న పిల్లాడిలా అలా మాట్లాడితే ఎలాగండి? ట్రీట్‌మెంట్ ఇన్ టైం లో తీసుకోవడం మంచిది..."
"నాకు చిరాకేసింది.
"నాకే జబ్బూ లేదు.నిక్షేపంగా ఉన్నాను. అయితే ఓ నెల్నాళ్ళపాటు 'నేచర్ క్యూర్' హాస్పిటల్లో చేరుతాను. చెప్పాను. నా మనసులో ఉన్న నిర్ణయాన్ని.
"వీల్లేదు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని వదిలిపెట్టి అందులోనూ కాబోయే మంత్రిగారి మొగుడి హోదా మెయింటెయిన్ చేయొద్దూ. అదీ ఆమె తాపత్రయం అన్నమాట.
"వరం. నాతో వాదించొద్దు. ఈ ఇంట్లో నా స్థానమేమిటో ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నాను. మీమీ విషయాల్లో నన్ను జోక్యం చేసుకోనివ్వరు నోరు తెరిచి మాట్లాడనివ్వరు.
ఇప్పుడిది నా శరీరం. నా రోగం. అంటే పూర్తిగా నా సొంత వ్యవహారమన్నమాటే కదా. కాబట్టి కనీసం ఈ ఒక్కవిషయంలోనైనా నా ఇష్టాన్ని సాగనివ్వండి. నేచర్‌క్యూర్ లోనే చేరుతాను. నా మాట వినండ్రా నా కుటుంబ సభ్యులందర్నీ ఉద్దేశిస్తూ చెప్పాను. నోటమాట రానట్లు ఎవరికి వారే నిశ్చేష్టులై నన్ను చూస్తుండిపోయారు.